
# కడుపు

ప్రతాప రవిశంకర్



అమలకిప్పుడు కడుపు. ఏడోనెల. రెండ్రోజుల క్రితం అమల సీమంతానికి వచ్చిన దగ్గిర బంధువులంతా ఆ రోజు వెళ్ళిపోయారు.

ఇప్పుడు ఇంట్లో అమల ఒంటరిగా ఉంది. తల్లి పక్కింటామెతో కబుర్లు చెబుతోంది గోడదగ్గర నిలబడి. ఆ కబుర్లు అమల కడుపు గురించే.

అమల నిల్చుంటే కడుపు బాగా ఎత్తుగా కనపడుతోంది. కొంతమందికి మరీ అంత ఎత్తుగా వుండదుట. కానీ అమలకలా కాదు. సీమంతానికి హాజరయిన ఓ నడివయసావిడ అమలకు కవల పిల్లలు పుడతారేమోననే సందేహాన్ని వ్యక్తం చేసింది. ఐనా అమల ఆ మాటను అంతగా పట్టించుకోలేదు.

కడుపు వచ్చిన అమలకు పెళ్లయి ఎనిమిది నెలలయ్యింది. అమల మెళ్లో పసుపుతాడు కడుతున్నప్పుడు వెంటనే కడుపు వస్తుందనే ఆలోచన ఎందుకో వచ్చింది. అదే నిజమయి అమలకు కడుపు వచ్చి కూర్చుంది.

కానీ - కడుపు రావడం అమలకు ఏమంత థ్రిల్‌ను, సంతోషాన్ని ఇవ్వలేక పోయింది. ఎందుకో అమలకు బాగానే తెలుసు.

ఎందుకంటే కడుపురావటం అమలకు

కొత్తేమీ కాదు. ఇంతకు ముందు అంటే పెళ్లి కావటానికి ముందే ఓ సారి కడుపు వచ్చింది. అందుకే -

మంచం మీద పడుకుంది ఆమె.

గదిలో ట్యూబ్ లైట్ కాంతులను పంచుతోంది. ఏడున్నర కావటంతో టి.వి.లో వార్తలు వస్తున్నాయి.

పడుకునే చూస్తోంది అమల.

పక్కింటామె కూడా సీమంతానికి వచ్చినా ఆమెతో అమల సీమంతం కబుర్లను చెబుతోంది ఆమె తల్లి. తప్పకుండా తనకు మనవడే పుడతాడని కొండంత నమ్మకంతో అంటున్నది. ఎందుకంటే తనక్కూడా మొదట మగపిల్లాడే పుట్టాడుట. తన కూతురిక్కూడా తప్పకుండా తన చాలే వస్తుందని ఆమె అభిప్రాయం.

వార్తలు చూస్తున్న అమలకు విసుగొచ్చింది. అవి ఏమంత ఆసక్తికరంగా లేవు. మరో దేశం నుంచి వచ్చిన ప్రధానికి మన దేశ ప్రధాని స్వాగతం పలుకుతున్నాడు నోరంతా తెరచి.

సరిగ్గా అప్పుడే లోపలకు వచ్చింది అమల తల్లి కాంతం. తల్లికి చెప్పి టి.వి. ఆఫ్ చేయించింది అమల.

గొప్ప రిలీఫ్ కలిగింది.

"నువ్వు భోజనం చెయ్యి" అన్నది కాంతం కూతురితో.

రోజూ ఏడున్నరకే భోజనం చేస్తుంది అమల కొన్ని నెలలనించీ.

చిన్నగా లేచింది.

ఇంతకు ముందయితే అమల కింద కూర్చునే భోజనం చేసేది. కానీ ఈ మధ్య భారీగా పెరిగిన కడుపువల్ల కింద కూర్చోటం కష్టమని బల్లమీదనే భోజనం చేస్తోంది.

డాక్టరు చెప్పిన బలవర్థకమయిన ఆహారాన్ని ఆరగించింది అమల. తర్వాత డాక్టరు సూచించిన మందులను మింగింది. రెండు రకాల పండ్లను కూడా తిన్నది.

మళ్లీ వచ్చి మంచం మీద పడుకుంది.

"టి.వి. చూస్తావా" అనడిగింది తల్లి.

"వద్దు" అన్నది ఆమె భయంగా.

"రేపు నువ్వు డాక్టరు దగ్గరకు వెళ్లాలి. గుర్తుందా?" అన్నదామె.



'అదేమిటయ్యా అప్పారావ్ - నువ్వు అంత కాలం కరాటే నేర్చుకున్నావు! మరి రాత్రి మీ ఇంటిలో దొంగలు పడితే ఏమీ చెయ్యలేదేమిటి?' నోరెళ్ళపెట్టి అడిగాడు అనంతం.

'ఏం చెయ్యమంటారు సార్! ఆ టైంలో ఎంత వెతికినా కరాటే డ్రస్ కనిపించలేదు మరి - అది వేసుకొంటేగాని నాకు ఊపురాదు' నీరసంగా అన్నాడు అప్పారావు.

"అవును. రేపు వేరే మందులు రాయించాలి. ఈ మందులు బాగోలేవు" అన్నది.

"నీ యిష్టం" అంటూ ఆమె కూతురి ఎదురుగా కుర్చీలో కూర్చుని రాబోయే అమల పురిటి గురించి మాట్లాడటం మొదటు పెట్టింది.

పరధ్యానంగా ఆ మాటలను వింటోన్నది అమల. ఆమె మనసంతా ఏదోగా వున్నది. తన వాళ్లు తన పట్ల చూపుతున్న ప్రేమను, ఆప్యాయతను చూస్తుంటే ఆమెకు వింతగా వున్నది. ఈ దేశంలో ఇంకే ఆడదీ కడుపుతో వుండనట్టూ, తనకే కడుపొచ్చినట్టూ వాళ్లు ప్రవర్తిస్తున్నారు.

ఏమిటీ మనుషులు? అనుకుంది.

పరిస్థితులు మనుషుల ప్రవర్తనను ఇంతగా శాసిస్తాయా? అనిపించింది.

లేకపోతే యేమిటి? తనకు మొదటి సారిగా కడుపొచ్చినప్పుడు వాళ్లంతా ఎలా ప్రవర్తించారు? ఎంత దారుణంగా తనని హింసించారు?

ఆలోచిస్తోంది ఆమె.

కూతురు తన మాటలను వినటం లేదని గ్రహించిన తల్లి మళ్లీ పక్కింటామె కోసం వెళ్లింది.

మొదట్లో తనకు కడుపు వస్తుందనే ఆలోచనే రాలేదు. ఎన్నాళ్లకి కడుపు వస్తుందో కూడా తెలీదు. తెలిసి వుంటే పెళ్లవక ముందే తను తల్లి అవతారం ఎత్తేదికాదు.

కళ్లు మూసుకుని జరిగిపోయిన సంఘటనలను గుర్తు చేసుకుంటోంది.

తను పెద్దమనిషయినట్టు తల్లి చెప్పినప్పుడు ఈ లోకమే చిత్రంగా అనిపించింది. ఏమిటీ తనలో ఈ మార్పు అనుకుంది. ఇంకొంచెం వయసు పెరిగాక తనకు బాగా తెలిసిన మనుషులే తనతో మాట్లాడుతున్నప్పుడు సిగ్గుగా అనిపించింది. ఆ మనుషులంతా చూపులతోనే తన వంటిని తడుముతున్నట్టూ, తనలో చోటు చేసుకున్న కొత్త అందాలను వాళ్లు తెలుసుకున్నట్టూ అనిపించేది.

కాలేజీలో చేరింది.

అమల ఆలోచనలకు అంతరాయం కలిగింది.

ఏదో పనిమీద వూరికి వెళ్లిన అమల తండ్రి విశ్వనాథం తిరిగివచ్చాడు.

"అమ్మాయి నిద్ర పోయిందా?" అనడిగాడు భార్యను.

"లేదు"

భోజనం చేసిందా?"

"ఆ....."

"మందులన్నీ వేసుకుందా?" మళ్లీ అడిగాడు.

"అన్నీ వేసుకుంది... మీరు ముందు స్నానం చెయ్యండి" అన్నది కాంతం భర్తతో.

"అది ఏదన్నా మరిచిపోయినా నువ్వు గుర్తు పెట్టుకోవాలి. అది లేవలేదు. దాని అవసరాలను మనమే గమనించాలి".

కాంతం విసుక్కుంది.

ఆయన స్నానంచేసి అమల దగ్గరకు వచ్చాడు కూతుర్ని పలకరించాడు.

"వంట్లో ఎలా ఉంది? బాగానే వుందా?' ' అడిగాడు అమల తలమీద చెయ్యివేసి.

"బాగానే వుంది నాన్నా, నువ్వు అమ్మా

భోజనాలు చేసిరండి" అన్నది ఆమె.

తండ్రి వెళ్ళిపోయాడు.

అమలకు నవ్వొచ్చింది.

తన కడుపువల్లే కదూ తనకిన్ని జాగ్రత్తలు - అనుకుంది.

ఇంతకు ముందు కూడా ఇదే కడుపు తనకు వచ్చింది. కానీ అప్పటికీ - ఇప్పటికీ మనుషుల ప్రవర్తనలో ఎంత వ్యత్యాసం?

మళ్లీ ఆగిపోయిన గతాన్ని లాగింది ఆమె-

కాలేజీలో తనకు చాలామంది మగాళ్లు కనిపించారు. తనని దొంగ చూపులు చూసేవాళ్ళు. తనకి గిలిగింతలు పెట్టినట్టుగా అనిపించేది. ఒకరోజు తన స్నేహితురాలు నర్మదకు ఓ ప్రేమలేఖ వచ్చింది. ఆ అమ్మాయి ఆ ఉత్తరాన్ని చదివి తనకిచ్చింది.

అమల ఆలోచనలకు మళ్లీ అంత రాయం కలిగింది.

భోజనం చేసిన తండ్రి వచ్చి కూతురితో మాట్లాడటం మొదలు పెట్టాడు. ఆయనతో మాట్లాడటం అమలకు ఇష్టంలేదు. గతాన్ని తల్చుకోవటంలో ఆమెకు చాలా తృప్తిగా వుంది. సంతోషంగా కూడా వుంది.

కానీ విశ్వనాథానికి ఇవేమీ తెలీదు.

ఇంటర్ పూర్తవుతున్నప్పుడు అమలలో ప్రేమ గురించి మగాళ్ల గురించిన ఆలోచనల తీవ్రత బాగా ఎక్కువయ్యింది. అందువల్లనే తనకూ ఒక్కడూ ప్రేమలేఖ రాయనందుకు మనసులోనే కుమిలిపోయింది. ఇలా కుమిలి పోతున్నప్పుడే ఇంటర్ రిజల్టు వచ్చాయి. ఎప్పుడూ మగవాళ్ల గురించే ఆలోచించిన అమల ఫెయిలయ్యింది.ఆ

> మీ ఊర్లో జరిగే నృత్య ప్రదర్శనలు, సంగీత కచేరీలు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాల వివరాలు సంక్షిప్తంగా రాసి ఫోటోలతో సహా పంపండి- ఆహ్వానం ఆ వివరాలు ప్రచురించి కళాకారులను ప్రోత్సహిస్తుంది.
>
> - ఎడిటర్.

తర్వాత ఇంటర్ పూర్తిచేయటానికి అమల చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. అందువల్ల ఆ ప్రయత్నాలకు చుక్కపెట్టి ఇంట్లోనే వుండి పోయింది ఆమె -

నిజానికి ఆ వుత్తరం నిండా తప్పులే ఉన్నాయి. ఐనా నర్మద ప్రేమకోసం తన ప్రాణం కూడా వదులు కోవాటినికి సిద్ధంగా వున్నానంటూ రాసిన వాడిమీద తనకు ప్రేమ పుట్టుకు వచ్చింది. తననెవరయినా అంతగా ప్రేమిస్తారా? అనుకుంది.

ఆ రాత్రి తనకంటూ ఓ ప్రేమలేఖ రానందుకు ఎంతో బాధపడ్డది. నర్మదమీద అసూయ పుట్టుకువచ్చింది.

తన ఆలోచనలన్నీ ఎప్పుడూ తన క్లాసులోనే తెలుగు సినిమాల్లో సహాయ నటుడిలా వుండే గోవిందరావు మీదనే వుండేవి. అతనెప్పుడూ తనని చూసి నవ్వేవాడు కాని ఒక్కసారి కూడా తనతో మాట్లాడలేదు. అందుకు తనెంతో నరకాన్ని అనుభవించింది రాత్రి వేళల్లో -

తండ్రి వెళ్లిపోయాడు కూతురి దగ్గర్నించి "నిద్రపో" అని చెప్పి,

పైన ఫ్యాన్ తిరుగుతున్న శబ్దం వినపడు తోంది. ఆమె కళ్లముందు సుందరం కనిపించాడు.

ఇప్పుడేం చేస్తున్నాడో? అనుకుంది.

సుందరం - అమలకు ప్రసాదించిన స్వర్గం ఆమెకు నరకప్రాయంగా మారింది. అతడి చొరవ ఆమెకు సంతోషాన్ని కలిగించింది. సుందరం అందంగా లేకపోతే నేం? అనుకుంది - అలాగని సుందరం అనాకారి కాదు. అవన్నీ గమనించే స్థితిలో లేదు ఆమె. ఇంట్లో కూర్చుని చదువుతున్న పుస్తకాలు - చూస్తున్న సినిమాలు ఆమెకు మగవాడి అవసరాన్ని పదే పదే గుర్తు చేశాయి. సరిగ్గా అలాంటి టైంలోనే పక్కపోర్షన్‌లోకి కొత్తగా అద్దెకు దిగిన వాళ్ళబ్బాయి సుందరం ఆమెకు ఓ ప్రేమలేఖ వ్రాశాడు. ఆ ఉత్తరం చదివిన అమల ఇక తనదే ఆలస్యమను కుంది. అతడిమీద తన ఇష్టాన్ని కళ్లతోటే తెలియజేసింది ఆమె.

సుందరం ఆలస్యం చెయ్యలేదు. ఆ రోజే ఎవ్వరూలేని ఓ క్షణం చూసి అమల బుగ్గమీద తన పెదవుల తాలూకు తడిని అంటించాడు. అప్పుడు సుందరం ఆమె కళ్లకు చాలా అందమైన వాడిలా కనిపించాడు.

అదృష్టం కలిసిరావటం అంటే యేమిటో ఆ తర్వాత వారంరోజులకుగానీ అమలకు తెలిసిరాలేదు. ఆ రోజు సాయంత్రమే ఆమె అన్న-వదిన వూరికి వెళ్లారు. అమ్మ-నాన్న దగ్గిరలో గుళ్ళోకి వెళుతూ కూతుర్ని కూడా తీసుకు వెళ్లారు హరికథ వినటానికి. నిద్ర వస్తోందని కొంచెం సేపటికి ఇంటికి వచ్చింది అమల. తర్వాత పదినిముషాలకు వారం క్రితం వూరికి వెళ్లిన సుందరం తిరిగి వచ్చాడు. వాళ్ళ అమ్మానాన్నా ఇంకో రెండు రోజుల వరకూ ఇంటికి రారు. వాళ్ళంతా కలిసి వెళ్లిన వూర్నించి.

ఇంట్లో ఒంటరిగా వున్న అమలను చూసిన సుందరానికీ - ఒక్కడిగా వూర్నించి తిరిగివచ్చిన సుందరాన్ని చూసిన అమలకీ - ఇక మిగిలింది సంతోషమే.

ఆ పైన వచ్చిన చిన్న చిన్న అవకాశాలను కూడా ఇద్దరూ బాగా వుపయోగించు కున్నారు.

దాని ఫలితమే అమల కడుపు.

తనకెప్పుడూ మంత్లీ పీరియడ్స్ సరిగా రావు కాబట్టి అమలతోపాటు ఆ ఇంట్లో ఎవ్వరూ ఆమెకు కడుపొచ్చిందని అను కోలేదు. కానీ అమలకు కడుపే అని పూర్తిగా తెలిసిపోయిన తర్వాత ఆమెకు నరకం చూపించారు.

అమలకు థ్రిల్లింగ్‌గా అనిపించింది.

తనకి కడుపు.

అసలు వూహించనేలేదు. ఐనా వచ్చింది.

తల్లి - తండ్రి - అన్న - అంతా అమలను దారుణంగా తిట్టారు. తండ్రి కొట్టాడు కూడా అన్నయ్యను అమ్మ కొట్టనివ్వలేదు.

వదిన మాత్రం - జాగ్రత్త పడివుంటే బావుండేది అమలా - అన్నది.

"చచ్చిపో" అన్నాడు తండ్రి.

"దానికి అన్నం పెట్టకు" అన్నాడు అన్నయ్య.

" నా కడుపున పుట్టగానే చచ్చినా బావుండేది" అన్నది తల్లి.

ఆ రాత్రి అన్నం తినలేదు. తినమని ఒక్కరూ తనతో అనలేదు. అమలనీ, అమల కడుపునీ చీదరించుకున్నారు.

అమల కడుపుకు కారకుడయిన సుందరం తమ కులం కానివాడు కాబట్టి అమల తండ్రి ఆ వూర్నించి ట్రాన్స్‌ఫర్ చేయించుకుని వెళ్లిపోయాడు. అమలకు ఎబార్షన్ ఆ కొత్తవూళ్లోనే జరిగింది రహస్యంగా.

మరో ఆర్నెల్లకు మరోసారి అదృష్టం సూర్యారావు రూపంలో వచ్చి అమల మెళ్లో మూడుముళ్ళు వేసింది.

పెళ్లయిన అమలకు మళ్లీ కడుపు.

అందుకే ఆమెకు ఈ రెండో కడుపు అంత థ్రిల్లింగ్‌గా అనిపించలేదు.

మొదటి కడుపు జ్ఞాపకాలతో నిద్రలోకి జారిపోయింది ఆమె -

తెల్లారి ఆమెను తండ్రి డాక్టరు దగ్గరకు తీసుకు వెళ్లాడు. కూతురి ఆరోగ్యానికీ, బలానికీ, రకరకాల మందులు టానిక్కులూ అడిగి మరీ రాయించాడు. ఇంటికివస్తూ రకరకాల పండ్లూ, బిస్కెట్లూ, స్వీట్లు, హార్లిక్స్ తీసుకువచ్చాడు.

"ఎందుకు నాన్నా ఇవన్నీ" అన్నది అమల.

"నువ్వు వట్టి మనిషివి కాదు. మాకు పండంటి మనవడ్ని కనివ్వాలి. ఇవన్నీ వాడి కోసం" అన్నాడు ఆప్యాయంగా.

మొదటిసారి కడుపు వచ్చినప్పుడు ఇవన్నీ ఏమైనాయి? అనుకుంది.

అప్పుడూ - ఇప్పుడూ కడుపు వచ్చింది తనకే - కానీ ట్రీట్‌మెంట్‌లో ఎంత భేదం?

సృష్టిలో ప్రతి ఆడదానికీ మాతృత్వం పొందటం అనేది ప్రకృతి న్యాయం. పెళ్లయిన ఆడదే తల్లి కావాలనటం సమాజ న్యాయం. రెండింటికి పొంతన లేదు అనుకుంది అమల చివరకు -

***

నెలలు నిండి ఆరోగ్యంగా వున్న కొడుకును కన్నది అమల. వాడ్ని చూసుకుంటూ - మొదటిసారి ఎబార్షన్ చేయించుకోకుండా వుంటే కొడుకే పుట్టే వాడేమో! వీడు నాకు రెండో కొడుకనే నిజాన్ని ఆయనకు ఎప్పటికీ తెలీకుండా జాగ్రత్త పడాలి. ఆయన్ని మోసం చెయ్యటం తప్పే. తమ రక్షణ కోసం ఆకులను ముళ్లుగా మార్చుకునే కొన్ని రకాల చెట్లలాగే మన రక్షణ కోసం కొంతమందిని మోసగించటం అంత తప్పుకాదేమో - అనుకుంది అమల.

***

తనకు కొడుకు పుట్టాడని మామగారు యిచ్చిన టెలిగ్రాంని చదువుకున్న సూర్యారావు తనతో తిరిగి పెళ్లవకుండానే తనవల్ల కడుపు తెచ్చుకున్న వనజ ఎబార్షన్ చేయించుకోకుండా వుంటే ఎవరు పుట్టే వాళ్ళో? వీడు తనకు రెండో సంతానమనే నిజాన్ని అమలకు తెలీకుండా తన గుండెలోనే సమాధి చేయాలి. ఒక నిజం తెలిసినందువల్ల మనిషికి సమస్యలు ఎదురవుతాయని తెలిసినప్పుడు ఆ నిజాన్ని తెలియనివ్వకుండా ఎదుటి మనిషిని మోసం చెయ్యటం తప్పుకాదు - అనుకున్నాడు కొడుకును చూడటానికి బయల్దేరుతూ.*

## ఆణిముత్యాలు :-

పింగళి లక్ష్మీకాంతం, కాటూరి వెంకటేశ్వర రావుల సౌందరనందం మహా కావ్యం. నాయికా నాయకులు సుందరీ నందులు-తాత్వికంగా వేర్వేరు వ్యక్తులు కారు. చిలకా, ఆ చిలక మనస్సు, లోపలి పంజరం లోపలి చిలకా నిజానికి వేరు వేరు కానట్టు.

లోపల పంజరాలుండే చిలకన్నీ, పంజరాల్లోపల వుండే చిలకల్ని పట్టుకుపోయి, రెక్కలిచ్చి, అవి సహజంగా తిరగవలసిన ఆకాశం లోకి వదిలేందుకు కపిలవస్తుపురానికి వచ్చిన గౌతమబుద్ధుడు ఈ కథకు సూత్రధారుడు.

పంజరంలో స్వేచ్ఛలేదు

ఆకాశానికి చెరవుండదు

పంజరపు చెర వైయక్తికమైన ప్రేమ. ఆకాశపు స్వేచ్ఛ విశ్వమానవీయమైన కరుణ.

ఈ చెరలోంచి ఆ స్వేచ్ఛలోకి ఎగరటం - ఈ ప్రేమలోంచి ఆ కరుణలోకి యెదగటం.

ఇది మానవతకు సహజమైన పరిణామం. ఈ పరిణామ మొక్కటే నిర్వాణానికి దారి.

(డా. ఎస్వీ భుజంగరాయశర్మగారి దీపమాలిక నుండి)

## రుబాయిలు

-- యస్.ఆర్.పృథ్వి

అక్షరాభ్యాసమప్పుడు ఓనమాలు
భవిష్యత్తులో వర్తమానపు ఆనమాలు
ఆశలతీగకు స్వరాలు పలికితే,
విద్య నేర్పిన గురువుకే పంగనామాలు.

ఉలివాత పడని వరకు అదిబండరాయి
సృష్టికే కానుక కలికి తురాయి
మనసద్దం ముక్కలైదే, చెక్కలైతే,
తాళిసైతం తల్లడిల్లే పరాయి

అరిష్టాలణచివేతకు చేసేరు యాగము
అర్ధాంగి మురిపానికి హృదయానురాగము
మానవతకే అవి ప్రతీకలుగా ఎదిగి,
కాల చక్రంలో అయినాయేమొ
అంతర్భాగము

మనసుతో స్నేహరాగమే జతగలుపు
మంచిని దొంగిలిచేయువాడి దుమ్మెదులుపు
ఆత్మీయము, తేనెనియలు విరజిమ్మగ,
యాదను బుట్టిననురాగానిదే తుది గెలుపు.

***